


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
ఆగస్టు 9, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




2లో

# సంస్థాగత పదవుల్లోనూ అదే జాప్యం

**నామినేటెడ్‌కు పేర్లు ఇవ్వని ఎమ్మెల్యేలు**

**ఐవీఆర్ఎస్‌కే ప్రాధాన్యంపై కినుక**

**పార్టీ పదవుల భర్తీలో అనేక సమస్యలు**

**ఎన్నికల కమిటీ వేసినా ఫలితం శూన్యం**

**పాలనలో చంద్రబాబు, లోకేశ్ బిజీ**

**కార్యాలయానికి సీనియర్లు దూరం**

**సమన్వయ భారమంతా పల్లాపైనే**

అమరావతి: వచ్చే ఏడేళ్లలో విశాఖపట్నాన్ని ప్రధాన ఆర్థిక శక్తిగా మలిచే ప్రతిష్ఠాత్మక రోడ్‌మ్యాపను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. ఉత్తరాంధ్రలోని ఎనిమిది జిల్లాలను కలిపి 'విశాఖ ఎకనామిక్ రీజియన్'గా అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రాంతాన్ని ఆంధ్రప్రదేశ్ వృద్ధి ఇంజన్‌గా తీర్చిదిద్దాలన్నారు. 2032 నాటికి ఈ రీజియన్‌ను 120 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని సూచించారు. రాబోయే ఏడేళ్లలో విశాఖను మరో ముంబై పార్టీ సంస్థాగత ఎన్నికల నిర్వహణకు టీడీపీ అధిష్ఠానం ఈ ఏడాది ఏప్రిల్‌లో కమిటీని నియమించింది. ఇందులో వర్ల రామయ్య అధ్యక్షుడిగా, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎండీ షరీఫ్, మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, సవిత, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు

(మిగతా 2వ పేజీలో)

# ఓట్ చోరీపై దేశవ్యాప్త ఉద్యమం



**జయప్రకాశ్ నారాయణ్ 'సంపూర్ణ విప్లవం' స్థాయిలో నిర్మాణానికి 'ఇండియా' యోచన**

**దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన..రాహుల్ గాంధీ 'ఓట్ చోరీ' ప్రజెంటేషన్**

**బీజేపీకి నష్టమే అంటున్న రాజకీయ వర్గాలు**

**ఓటరుకార్డు-ఆధార్ అనుసంధానంతో బోగస్ ఓట్లకు చెక్‌పడుతుంది: ఈసీ వర్గాలు**

న్యూఢిల్లీ, దేశవ్యాప్తంగా వివిధ మార్గాల్లో ఓట్లను కొల్లగొట్టేందుకు బీజేపీతో ఎన్నికల సంఘం కుమ్మక్కు అయిందన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. కర్ణాటకలోని బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ స్థానం, దాని పరిధిలోని మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్ ఓటర్ల జాబితా ఆధారంగా ఆయన ఇచ్చిన 'ఓట్ చోరీ' ప్రజెంటేషన్‌కు మంచి స్పందన వచ్చిందని ఇండి కూటమి భావిస్తోంది. దీనిని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లి, బీజేపీని ఎండగట్టేందుకు సిద్ధమైంది. గతంలో ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా జయప్రకాశ్ నారాయణ్ నిర్మించిన 'సంపూర్ణ విప్లవం' ఉద్యమం తరహాలో దేశవ్యాప్తంగా ప్రజా ఆందోళనను లేవనెత్తాలని ఇండి కూటమి నేతలు నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది. కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని, ఎన్నికలు జరగనున్న బిహార్‌లో దూకుడుగా వ్యవహరించాలని భావిస్తున్నట్టు సమాచారం. గురువారం సాయంత్రం రాహుల్ నివాసంలో విందు భేటీలో

(మిగతా 2వ పేజీలో)

## త్వరలోనే బీఆర్ఎస్ ఖాళీ

- పలువురు గులాబీ మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మాతో టచ్‌లో ఉన్నారు
- రేపు బీజేపీలోకి గువ్వల బాలరాజు
- అసంతృప్తిగా ఉన్న కాంగ్రెస్ నేతలు సమయం కోసం ఎదురుచూస్తున్నారు
- బీజేపీ రాష్ట్రాధ్యక్షుడు రాంచందర్‌రావు



## ధర్మస్థల కవరేజీపై మీడియాకు అడ్డుకట్ట వేయలేం

- చాలా అరుదైన కేసుల్లోనే 'గ్యాగ్ ఆర్డర్'
- సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టీకరణ, 15వ ప్రదేశంలో తనిఖీలు ప్రారంభం



## స్పోకెన్ ఇంగ్లీష్ తరహాలో స్పోకెన్ తమిళం

- కేంద్ర ప్రభుత్వ విద్యా విధానానికి ప్రత్యామ్నాయంగా సొంత విధానాన్ని ప్రకటించిన సీఎం స్టాలిన్
- విద్యను మునుపటిలా రాష్ట్ర జాబితాలో చేర్చాలని..
- నీట్ పరీక్షలు రద్దుకు కేంద్రాన్ని కోరతామని వెల్లడి





## వైసీపీకి పులివెందులలో ఓటమి భయం పట్టుకుంది: మంత్రి సవిత

**వైసీపీ నేతలపై మంత్రి సవిత ఫైర్**

**డైవర్షన్ పాలిటిక్స్ తో గందరగోళం సృష్టిస్తున్నారని విమర్శ**

**వైసీపీ దాడుల వల్లే సునీత పులివెందులకు రాలేకపోతున్నారని వ్యాఖ్య**

**దాడులు చేసి ఆ నిందను టీడీపీపై మోపుతున్నారని ఆరోపణ**

**సూపర్ సిక్స్ పథకాలతో పులివెందులలో టీడీపీ గెలుపు ఖాయమని ధీమా**

పులివెందులలో వైసీపీ నాయకులు ఓటమి భయంతో డైవర్షన్ రాజకీయాలకు తెరలేపారని రాష్ట్ర మంత్రి సవిత తీవ్రస్థాయిలో ఆరోపించారు. జడ్పీటీసీ ఎన్నికల్లో ఓడిపోతామనే ఆందోళనతోనే వైసీపీ నేతలు ఉద్దేశపూర్వకంగా గందరగోళం సృష్టిస్తూ, ఆ నిందను టీడీపీపై మోపే ప్రయత్నం చేస్తున్నారని ఆమె విమర్శించారు.

2లో

# ఉజ్వలకు రూ.12 వేల కోట్లు




2లో

**2025-26 సంవత్సరానికి కేటాయింపు**

**సాంకేతిక విద్యా సంస్థల అభివృద్ధికి ఎంఈఆర్ఐటీఈ.. రూ.4,200 కోట్లు**

**ప్రభుత్వరంగ చమురు సంస్థలకు 30 వేల కోట్లు.. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలు**

న్యూఢిల్లీ, ఆగస్టు 8: కేంద్ర మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. శుక్రవారం ఢిల్లీలో ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర క్యాబినెట్ ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై)ను కొనసాగించేందుకు ఆమోదం తెలిపింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఈ పథకానికి రూ.12,000 కోట్లు కేటాయించింది. పీఎంయూవైతో దేశవ్యాప్తంగా 10.33 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. దేశంలోని పేద మహిళలకు ఎల్పీజీ కనెక్షన్లు అందించేందుకు గాను 2016 మేలో ఈ పథకాన్ని ప్రారంభించారు. 14.2 కిలోల వంట గ్యాస్ సిలిండర్‌పై రూ.300 సబ్సిడీ ఇస్తూ, ఏడాదికి 9 సిలిండర్ల వరకు

(మిగతా 2వ పేజీలో)



# ఆధారాలు చూపించు, లేదంటే క్షమాపణ చెప్పు

**ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై బండి సంజయ్‌పై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం**

**48 గంటల్లోగా క్షమాపణ చెప్పాలని గట్టిగా డిమాండ్**

**లేకపోతే పరువునష్టం దావా వేస్తానని తీవ్ర హెచ్చరిక**

**త్వరలోనే లీగల్ నోటీసులు పంపుతామని వెల్లడి**

**బండికి కనీస పరిజ్ఞానం కూడా లేదంటూ ఘాటు విమర్శలు**

కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో తనపై చేసిన ఆరోపణలను 48 గంటల్లోగా వెనక్కి తీసుకుని, బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బండి సంజయ్‌పై పరువునష్టం దావా వేసి కోర్టుకు ఈడుస్తానని కేటీఆర్ గట్టిగా హెచ్చరించారు. ఈ మేరకు త్వరలోనే ఆయనకు అధికారికంగా లీగల్ నోటీసులు పంపనున్నట్లు స్పష్టం చేశారు. కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్, రాజకీయ లబ్ధి కోసమే తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలకు సంబంధించి

(మిగతా 2వ పేజీలో)



## త్వరలోనే బీఆర్ఎస్ ఖాళీ

నాగర్‌కర్నూల్,: బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆదివారం బీజేపీలో చేరబోతున్నారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు ప్రకటించారు. గులాబీ పార్టీ త్వరలోనే ఖాళీ కాబోతోందని, బాలరాజు చేరికనే అందుకు సంకేతమని తెలిపారు. బీఆర్ఎస్ నాయకత్వంపై ఆ పార్టీ నేతలు నమ్మకం కోల్పోయారని చెప్పారు. శుక్రవారం రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్‌కు చెందిన పలువురు మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు తమతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. కారు పార్టీలో అంతర్గత కుమ్ములాటలు రోడ్డున పడుతున్నాయని, ఈ పరిస్థితిలో వారికి బీజేపీయే ప్రత్యామ్నాయంగా కనిపిస్తోందని వివరించారు. కాంగ్రెసలో కొంత మంది తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, వారంతా సమయం కోసం చూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎసలకు చెందిన కొందరు రాజకీయ ప్రముఖులకు బీజేపీ వేదిక కాబోతోందని వెల్లడించారు. వీరితో పాటు యువత, మేధావులు, విద్యావేత్తలను కూడా బీజేపీలో చేరాలని ఆహ్వానిస్తున్నట్లు రాంచందర్‌రావు చెప్పారు. కాగా, నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుతో బీజేపీలోకి వెళ్లాలనుకున్న మరో ముగ్గురు మాజీ ఎమ్మెల్యేల చేరిక పలు కారణాల వల్ల వాయిదా పడినట్లు తెలిసింది. కమలం అధిష్ఠానంతో చర్చలు సఫలీకృతమైతే అలంపూర్ మాజీ ఎమ్మెల్యే అబ్రహాం కూడా బీజేపీ గూటికి వెళతారనే ప్రచారం బలంగా జరుగుతోంది. ఫామ్‌హౌసలో ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ఉన్న మరో మాజీ ఎమ్మెల్యే కూడా కాషాయ కండువా కప్పుకునేందుకు సిద్ధమవుతున్నట్లు సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరుగుతోంది.

## ఉజ్వలకు రూ.12 వేల కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

అందజేస్తున్నారు. మరోవైపు సాంకేతిక విద్యా సంస్థల అభివృద్ధికి ఉద్దేశించిన 'మల్టీడిసిప్లినరీ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ ఇంప్రూవ్‌మెంట్ ఇన్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎంఈఆర్ఐటీఈ)' పథకానికి కూడా కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 2025-26 నుంచి 2029-30 ఆర్థిక సంవత్సరం వరకు ఈ పథకం అమలు కోసం రూ.4,200 కోట్లు కేటాయించాలని నిర్ణయించింది. దీనికి తోడు మరో రూ.2100 కోట్లు ప్రపంచ బ్యాంకు నుంచి రుణంగా తీసుకోనుంది. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా ఉన్న 275 ప్రభుత్వ, ఎయిడెడ్ సాంకేతిక విద్యా సంస్థలకు సాయం అందించనున్నారు. నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలను పెంచడమే ప్రధాన లక్ష్యంగా చేపడుతున్న ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా 7.5 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనున్నట్లు అంచనా. వీటితోపాటు అసోం, త్రిపురలకు రూ.4,250 కోట్లతో ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, తమిళనాడులో 'మరక్కానం-పుదుచ్చేరి' నాలుగు లేన్ల రహదారి నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

## వైసీపీకి పులివెందులలో ఓటమి భయం పట్టుకుంది

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారని ఆమె విమర్శించారు. పులివెందులలో నెలకొన్న పరిస్థితులపై మంత్రి సవిత మాట్లాడుతూ, "వైసీపీ నాయకులు చేస్తున్న దౌర్జన్యాలు, బెదిరింపుల కారణంగా వైఎస్ వివేకానంద రెడ్డి జయంతి కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఆయన కుమార్తె సునీత కూడా భయపడుతున్నారు. గత మూడు రోజులుగా జరుగుతున్న దాడుల వెనుక వైసీపీ నేతలే ఉన్నారు. వారే దాడులు చేయించి, దాన్ని టీడీపీకి అంటగట్టాలని చూస్తున్నారని సునీత ఆవేదన వ్యక్తం చేశారు" అని సవిత తెలిపారు. పులివెందులలో టీడీపీ గెలుపు ఖాయమని మంత్రి సవిత ధీమా వ్యక్తం చేశారు. "గత ఏడాదిగా పులివెందులలో ప్రశాంత వాతావరణం నెలకొంది. మా సూపర్‌సిక్స్ పథకాలకు ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. ఈ సానుకూలతల నేపథ్యంలో ఇక్కడి రెండు స్థానాలనూ టీడీపీ కైవసం చేసుకుంటుంది. ఈ నిజాన్ని జీర్ణించుకోలేకే వైసీపీ నేతలు ధర్నాలు చేయడం, పోలీసులను బెదిరించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు" అని ఆమె పేర్కొన్నారు. 'జగన్ రప్పా.. రప్పా' వంటి నినాదాలు, వైసీపీ నేతల అసభ్యకర వ్యాఖ్యలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, టీడీపీ ఎల్లప్పుడూ ప్రజాస్వామ్యబద్ధంగానే ఎన్నికలను ఎదుర్కొంటుందని మంత్రి సవిత స్పష్టం చేశారు.

## కేసీఆర్ ఆఖరికి కూతురు, అల్లుడు ఫోన్లు కూడా ట్యాప్ చేయించారు: బండి సంజయ్

తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) తన సొంత కూతురు కవిత, అల్లుడు అనిల్ కుమార్‌తో పాటు మేనల్లుడు, అప్పటి మంత్రి టీ. హరీశ్ రావు ఫోన్లను కూడా ట్యాప్ చేయించారని అన్నారు. శుక్రవారం నాడు ఈ కేసుకు సంబంధించి సిట్ ఎదుట సాక్షిగా హాజరైన ఆయన, విచారణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పాలనలో మావోయిస్టుల పేరు చెప్పి రాజకీయ నాయకుల ఫోన్లను ట్యాప్ చేశారని బండి సంజయ్ ఆరోపించారు. కేవలం తన ఫోన్లే కాకుండా తన కుటుంబ సభ్యులు, పీఏ, చివరికి డ్రైవర్ ఫోన్లను కూడా ట్యాప్ చేశారని అన్నారు. బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, న్యాయవాదులు, వ్యాపారవేత్తలు, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్లు, సినీ నటుల ఫోన్లు కూడా ట్యాపింగ్ జాబితాలో ఉన్నాయని, ఆ జాబితా చూసి తాను ఆశ్చర్యపోయానని తెలిపారు. పేపర్ లీకేజీ కేసును విచారిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి ఫోన్‌ను సైతం ట్యాప్ చేశారని ఆయన ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా రాజకీయ నాయకులను బెదిరించి వందల కోట్లు స్వాధీనం చేసుకున్నారని బండి సంజయ్ ఆరోపించారు. అలా దొరికిన డబ్బును కేసీఆర్, కేటీఆర్, అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు, మరో పోలీసు అధికారి రాధాకిషన్ రావు పంచుకున్నారని అన్నారు. "రూ. 20 కోట్లు పట్టుకుంటే, రికార్డుల్లో కేవలం రూ. 2 కోట్లు మాత్రమే చూపించేవారు" అని ఆయన వివరించారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి నుంచి రూ. 7 కోట్లు పట్టుకున్నారని, ఆ డబ్బు ఏమైందో ఇప్పటికీ తెలియదని అన్నారు. ఈ కేసు దర్యాప్తు విషయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కేసీఆర్‌కు మధ్య రహస్య ఒప్పందం ఉందని, అందుకే ఆయనకు క్లీన్ చిట్ ఇచ్చారని ఆరోపించారు.

# అభిమానుల కోలాహలం మధ్య ఘనంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన... మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్

### హాజరైన మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఆర్.ఎస్.కె ఫౌండేషన్ సభ్యులు





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ జన్మదిన వేడుకల్ని మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ర్యాకల అభిమానులు ఆర్ ఎస్ కె ఫౌండేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఆలేరు శాసనసభ్యులు బూడిద భిక్షమయ్యగౌడ్, భువనగిరి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, భువనగిరి టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, కేశవపట్నం రమేష్, సుబ్బురు బీరు మల్లయ్య, సందెల సుధాకర్, అధికం లక్ష్మీనారాయణ గౌడ్, నీలం ఓం ప్రకాష్ గౌడ్, జన్మదిన వేడుకకు హాజరై కేక్ కట్ చేయించి, కాలువతో సత్కరించి డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి మండలంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతంకై కృషి చేస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకై, నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు వారి ఉన్నత చదువులకు అన్ని విధాలుగా అండగా ఉంటూ వారి అభ్యున్నతికై కృషి చేస్తూ, భువనగిరి మండల ప్రాంత ప్రజలకు అనునిత్యం అండగా ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆ ప్రాంత ప్రజల మన్ననలు పొందిన నాయకుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అని అన్నారు, ఈ కార్యక్రమంలో రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కస్తూరి పండు, చిన్న మల్లికార్జున్, బోయినపల్లి పాండు, కంచు మల్లయ్య, పుట్ట వీరేష్, రాసాల మల్లేష్, సత్యనారాయణ గౌడ్, చిలివేరు మధు, బాత్క అశోక్ యాదవ్, నాగేందర్ బాబు, పుత్తుడి సురేష్, బాల మల్లేష్, ప్రవీణ్, జిన్నా భాయ్, నరసింహ, పల్లెపాటి కొండల్, కృష్ణ, సుభాష్ ఆర్ ఎస్ కె ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# ఆర్ ఎస్ కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు

టేకుల సోమారం మా సాధన సంస్థ లో మానసిక దివ్యాంగులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

రావుల సురేష్ ఆధ్వర్యంలో చెరువుగట్టులో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

బాత్క అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో హాస్పిటల్ రోగులకు పండ్ల పంపిణీ, వృద్ధులకు అన్న ప్రసాద వితరణ







యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భారత రాష్ట్ర సమితి జిల్లా నాయకులు, ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా ఆర్ ఎస్ కె ఫౌండేషన్ సభ్యులు, జిల్లావ్యాప్తంగా అన్నదాన వితరణ కార్యక్రమాలు, వృద్ధులకు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు, అయాన్స్ భార్గవ్ సేవా ట్రస్ట్ రావుల సురేష్ ఆధ్వర్యంలో చెరువుగట్టులో ఆలయానికి వచ్చిన భక్తులకు,అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఆర్ ఎస్ కె ఫౌండేషన్ సభ్యులు బాత్క అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ కేంద్రంలో ప్రధాన హాస్పిటల్ వద్ద రోగులకు పండ్ల పంపిణీ, రోడ్ల పైన మానసిక రోగులకు, వృద్ధులకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు, టేకుల సోమారం మా సాధన సంస్థలో ఎస్.కె హైమత్, యాకూబ్ , గోవర్ధన్, షరీఫ్ ఆధ్వర్యంలో మానసిక దివ్యాంగులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు ఆర్ ఎస్ కే ఫౌండేషన్ సభ్యులు, భువనగిరి మండల లోని యువజన సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు





## తాజ్‌పూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ బర్త్డే స్పెషల్ గిఫ్ట్!

### లబ్ధిదారులకు ఇంటికి 25 బస్తాల సిమెంట్ అంతజేత

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు, సామాజికవేత్త, స్వర్ణ నంది అవార్డు గ్రహీత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ పుట్టినరోజుని పురస్కరించుకొని, తన స్వగ్రామం తాజ్ పూర్ గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు, నిరుపేదలకు ప్రతి ఇంటికి 25 సిమెంట్ బస్తాలను అందజేశారు, వారి సందర్భంగా మాట్లాడుతూ మా గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రభుత్వం పెట్టిన కొన్ని షరతులతో, కొన్ని నియమాలతో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణానికి ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని,ఈరోజు నా పుట్టినరోజు సందర్భంగా వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ,నిరుపేదలకు ప్రతి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 25 బస్తాల సిమెంటును అందించానని తెలిపారు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ బేస్మెంట్ లెవల్ లోనే ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని మా గ్రామ నాయకుడు మా బిడ్డ శీను వారి పుట్టినరోజు సందర్భంగా మాకు సిమెంటు అందించడం ఎంతో ఆనందంగా ఉందని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ని అభినందించారు

# అష్టలక్ష్మి దేవాలయంలో కొనసాగుతున్న శ్రావణమాస వేడుకలు

## శ్రావణమాస వేడుకల్లో భాగంగా వరలక్ష్మీ వ్రతాలు..



కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఆగస్టు 8 : కోరుట్ల పట్టణ ఆదర్శ్ నగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రావణమాస వేడుకల్లో భాగంగా అమ్మవారికి వరలక్ష్మి వ్రతాలు ప్రత్యేక కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి శ్రీ పెరుంబుదూరి శ్రీనివాసా చార్య లు మాట్లాడుతూ శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం ఒక హిందూ ఆచారం వరలక్ష్మీ దేవత విష్ణు మూర్తి భార్య హిందూ మతం ప్రకారం ఈ పండగ విశిష్టమైనది వరాలు యిచ్చే దేవతగా వరలక్ష్మీ దేవిని కొలుస్తారు ఈ పూజలు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల్లో అధికంగా స్త్రీలు కొలుస్తారు ఈ పండగను ముఖ్యంగా వివాహమైన మహిళలు నిర్వహిస్తారు ఈ రోజున దేవతను పూజిస్తే అష్టలక్ష్మీ పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకుంటారు ముఖ్యంగా మంచి భర్త కుమారులు కలగాలని కూడా అమ్మాయిలు పూజిస్తారు ఈ దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు అయిన సంపద భూమి శిక్షణ ప్రేమ కీర్తి శాంతి సంతోషం శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం మిగిలిన లక్ష్మీ పూజల కంటే వరలక్ష్మీ పూజ శ్రేష్టమని శాస్త్ర వచనం శ్రీహరికి ఇష్టమైన పైగా విష్ణువు జన్మ నక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణమాసంలో ఈ వ్రతం చేస్తే విశేష ఫలితాలు లభిస్తాయంటారు సర్వ మంగళ సంప్రాప్తి కోసం సకలాభీష్టాల కోసం నిత్య సుమంగళిగా తాము వర్ధిల్లాలని పుణ్యస్త్రీలు ఈ వ్రతం చేస్తారు అనంతరం ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రావణ మాస వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ సుభద్ర దంపతుల తో పాటు ఎలిశెట్టి భూమారెడ్డి ముత్యాల గంగాధర్ చౌటుకురి అంజయ్య పురుషోత్తం కోటగిరి మహేష్ ఇల్లెందుల వెంకట్రాములు వెంకటేశ్వరరావు చిలుక గంగాధర్ భూమయ్య చందు శ్రీనివాస్ శేఖర్ మనోహర్ సతీష్ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి శ్రీ పెరుంబుదూరి శ్రీనివాసా చార్య భక్తులు మహిళలు చిన్నారులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# గ్రామం గుండెలో పుట్టి - విశ్వవిద్యాలయం గౌరవాన్ని అధిరోహించిన పయనం

### ఓయూ నుంచి డాక్టరేట్ అందుకున్న దేశపాక వెంకన్న

### ఆయన జీవిత ప్రయాణం యువతకు మార్గదర్శకం అని పలువురు ప్రశంసలు





సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 8 డా. దేశపాక వెంకన్న జీవితం పట్ల ఉన్న గౌరవాన్ని, అంబేద్కర్ స్ఫూర్తిని, గ్రామీణ నేపథ్యాన్ని, అలాగే ఆయన సాధించిన శిఖరాన్ని అందంగా ప్రతిబింబిస్తుంది.చదువు అనేది కేవలం పుస్తకాల కష్టమే కాదు, జీవిత పోరాటం. ఈ మాటలకు నిజమైన ఉదాహరణ నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండలంలోని మనిమద్దే అనే చిన్న గ్రామానికి చెందిన దేశపాక వెంకన్న చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయారు. జీవితపు తొలి దశలోనే తండ్రి మాయం కావడంతో, తల్లి వైపు అమ్మమ్మ ఇంటిలో ఉండి విద్యను కొనసాగించారు. చదువు పట్ల ఉండే పట్టుదల, కుటుంబానికి చేయూత అందించాలన్న ఆత్మబలం ఆయనను జీవితంలో ముందుకు నడిపించింది. చదువు పట్ల ఉన్న ఆశ, తపన, సామాజిక బాధ్యత గల దృష్టితో జీవితాన్ని మలిచారు. విద్యను ఓ ఆయుధంగా మలుచుకుని, నడకకు మార్గం లేని చోట చదువుతోనే దారి వేసుకున్న వెంకన్న జీవితం, చాలా మంది యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.అమ్మమ్మ ఇంటిలో ఉంటూ మనిమద్దేలో 1 నుంచి 4వ తరగతి వరకు చదువుకొని ఆపై చిత్తలూరు గ్రామంలోని సామాజిక సంక్షేమ హాస్టల్ లో ఉండి పదవ తరగతి వరకు విద్యాభ్యాసం కొనసాగించారు. నల్గొండలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. కానీ ఆర్థిక ఇబ్బందుల వలన సంప్రదాయ విద్యను కొనసాగించలేక, హైదరాబాద్ కి వలస వెళ్లి ఐటిఐ చేశారు.రోజూ పని చేసి, రాత్రి వేళల్లో సెక్యూరిటీ ఉద్యోగాలు చేస్తూ ఎన్నో కష్టాలను ఎదుర్కొని విద్యను కొనసాగించారు. చదువంటే కల, అవసరం, ప్రయాణం అన్నట్టు, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ స్ఫూర్తి తో ఉన్నత విద్యా అభ్యసించాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ పూర్తి చేశారు. ఓయూలో ఎంఏ పూర్తి చేశారు. తర్వాత బీఈడీ చదివారు. 2008లో, "నల్గొండ జిల్లాలో ప్రజా ఆరోగ్యంపై ఫ్లోరైడ్ నీటి ప్రభావం" అనే అంశంపై పీహెచ్డి కోసం పరిశోధన ప్రారంభించి, ప్రొఫెసర్ సునంద పాండే పర్యవేక్షణలో విజయవంతంగా పూర్తిల్ చేశారు.సామాజిక కోణం లో ప్రజా ఆరోగ్యం పై ఫ్లోరైడ్ నీటి ప్రభావం అనే అంశం మీద మొట్ట మొదటి సారీ పరిశోధన చేసింది సోషియాలజీ డిపార్ట్మెంట్ లో వెంకన్న మాత్రమే. ఫ్లోరైడ్ ప్రాంత బాధితలకు, ప్రభుత్వ యంత్రాంగంకు ఫ్లోరైడ్ నుండి విముక్తి పొందడానికి ఈ పరిశోధన చాలా ఉపయోగపడుతుంది. 2025 లో ఉస్మానియా విశ్వవిద్యా లయం నుండి డాక్టరేట్ పట్టా అందుకున్నారు.ఈ ప్రయాణం సాదారణమైనది కాదు. ప్రతి అడుగులోనూ పోరాటం ఉంది. కానీ చదువు పట్ల నిబద్ధత, సమాజం పట్ల బాధ్యత, కుటుంబం పట్ల ప్రేమ ఆయనను ఓ విజేతగా తీర్చిదిద్దాయి. ఆయనకు 26 జూలై 2025న ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ డిగ్రీ లభించడం ద్వారా, ఒక చిన్న గ్రామం నుండి వచ్చిన వ్యక్తి సుస్థిరమైన శాస్త్రీయ విజ్ఞానాన్ని సంపాదించగలడు అనే నమ్మకాన్ని సమాజానికి చాటి చెప్పిన ఘనత ఆయనది ఈ సందర్భంగా డా. దేశపాక వెంకన్న తాను ఎదుర్కొన్న సవాళ్ళకు, తన విజయం వెనుక నిలిచిన ముఖ్యంగా స్వర్గీయ అమ్మమ్మకి, అమ్మకి, తన జీవిత భాగస్వామి అయిన దీప్తి గారికి, సహకరించిన కుటుంబ సభ్యులకు, మిత్రులకు, గురువులకు, మరియు తన జీవిత ప్రయాణానికి తోడైన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఇది కేవలం వ్యక్తిగత గెలుపు మాత్రమే కాదు – ప్రతి గ్రామ యువకుడికి ఆశ, ఆదర్శంగా నిలిచే జీవన యాత్ర.

# పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి: కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్



మాదాపూర్ వార్త మిర్రర్ : చందనగర్ సర్కిల్ మాదాపూర్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బందికి పారిశుధ్య సూపర్ వైజర్లతొ కలిసి పీపీఈ కిట్ల ను పారిశుధ్య సిబ్బందికి అందచేసిన శేర్లింగంపల్లి నియోజవర్గం ఇంచార్జ్,కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్. మాట్లాడుతూ... పరిశుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యవంతమైన జీవితం గడిపేందుకు నిరంతరం పనిచేస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది సేవలు వెలకట్టలేనివని, అన్నికాలాల్లో విధులను నిర్వహించే సందర్భంగా పారిశుధ్య సిబ్బంది పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారికి అన్నివిధాలుగా ఉపయోగపడే విధంగా సబ్బులు, నూనె, శానిటైజర్, మాస్కులు, టోపీలు, గ్లౌజులు మొదలైన వస్తువులతో కూడిన వ్యక్తిగత రక్షణ పరికరాలతో కూడిన కిట్‌లను జీహెచ్ఎంసీ పారిశుధ్యసిబ్బందికి ఇచ్చేందుకు రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున వాటిని పారిశుద్ధ్య సిబ్బందికి పంపిణీ చేయడం జరిగినదని, సమయానుకూలంగా కిట్‌లోని రక్షణ వస్తువులను వాడుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, విధులను చిత్తశుద్ధితో నిర్వహించాలని కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో చందానగర్ డిప్యూటీ కమీషనర్ శశిరేఖ, ఏ.సీ.పీ. నాగి రెడ్డి, మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడు నాగేష్ నాయక్, వైద్యాధికారి కే ఎస్ రవి ఎస్ ఎస్ శ్రీనివాస్ ఎస్ ఆర్ పీ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఎఫ్ ఏ ఎస్ అజహరుద్దీన్ సంతోష్ విజయ్ కుమార్ అంకయ్య బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా

### 14 మంది అరెస్టు

### 7.400 కేజీల గంజాయి,కారు 3 బైకులు 10 సెల్ ఫోన్లు స్వాధీనం

### ఫరారులో ప్రధాన నిందితుడు డిఎస్పి రాజశేఖర్ రాజు



మిర్యాలగూడ, ఆగస్టు 8:- (వార్త మిర్రర్) అక్రమంగా గంజాయిని రవాణా చేస్తున్న అంతర్రాష్ట్ర నిందితులను మిర్యాలగూడ టూ టౌన్ ,మిర్యాలగూడ రూరల్ పోలీసులు పట్టుకున్నట్లు డిఎస్పి కె.రాజశేఖర్ రాజు తెలిపారు. శుక్రవారం 2 టౌన్ పోలీస్ స్టేషన్లో జరిగిన విలేఖరుల సమావేశంలో నిందితులను ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన భూక్య హనుమానాయక్, సింగాల కాటంరాజు నరసరావుపేట జిల్లా కారంపాడికి చెందిన మద్దూరి చంటిలు జల్సాలకు అలవాటు పడి ఒక గ్రూపుగా ఏర్పడి ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ఆనంద్ గురు నుండి గంజాయి కొనుగోలు చేసి అధిక ధరలకు అమ్ముతున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే గంజాయి అలవాటు ఉన్న మిర్యాలగూడ పట్టణానికి చెందిన కొందరు యువకులతో పరిచయం పెట్టుకొని వారికి అధిక ధరలకు గంజాయి అమ్ముతున్నారని చెప్పారు. ముగ్గురు రెండు గ్రూపులుగా విడిపోయి ఈనెల 7న గురువారం కారులో ఐదున్నర కిలోల గంజాయి బైకుపై రెండున్నర కిలోల గంజాయిని మిర్యాలగూడకు తీసుకెచ్చి అమ్ముతుండగా నమ్మదగిన సమాచారం మేరకు వారిని పట్టుకున్నట్టు తెలిపారు. వీరి నుండి ఒక కారు ఏడున్నర కిలోల గంజాయి 3 బైకులు, 10 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిని విచారించగా నరసరావుపేటకు చెందిన మద్దూరీ చంటి, మిర్యాలగూడ పట్టణానికి చెందిన షేక్ రియాజ్, మహమ్మద్ అర్షత్, అయూబ్, మహమ్మద్ సలీం అక్బర్, మహమ్మద్ జునైద్ అలీ, షేక్ అఫ్రోజ్ ,కుర్ర సందీప్, ఎండి.సో హెల్, ఎండి నసిరోద్దీన్ బాబా, ఎస్కే సమీర్, ఎండి సమీర్, ఖానాపురం శరత్ లను అదుపులో తీసుకున్నామని తెలిపారు. ప్రధాన నిందితులైనా ఒడిస్సా రాష్టనికి చెందిన ఆనంద్ గురు, భూక్య హనుమాన్ నాయక్, సింగాల కాటంరాజులు పరారీలో ఉన్నారని వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం ప్రత్యేక బృందాలుగా ఏర్పడ కేసును చేదించిన టూ టౌన్ ఇన్స్పెక్టర్ సోమ నరసయ్య, రూరల్ ఎస్ఐ ఎం.లక్ష్మయ్య, టూ టౌన్ ఎస్ఐ బి.రాంబాబు పోలీస్ సిబ్బందిని అభినందించారు.



## శాంతినికేతన్ స్కూల్ లో రక్షా బంధన్ వేడుకలు

కల్వకుర్తి ఆగస్టు 8 వార్త మిర్రర్ ప్రతినిధి:- రాఖీ పండుగను పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలోని శాంతినికేతన్ స్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మీరు మాకు రక్ష...మేము మీకు రక్ష.. మనం అందరం దేశానికి,ధర్మానికి రక్ష అనే సందేశంతో కల్వకుర్తి ఆర్డీవో జనార్ధన్ రెడ్డి, డిఎస్పి సాయి రెడ్డి వెంకట్ రెడ్డి,తహసిల్దార్ ఇబ్రహీం,సర్కిల్ ఇనిస్పెక్టర్ నాగార్జున,ఎస్ఐ మాధవ రెడ్డి, సబ్ జైలు జైలర్ చంద్ర శేఖర్, ఆయ శాఖల సిబ్బంది, జైలు ఖైదీలకు పాఠశాల చిన్నారులు రాఖీని కట్టి స్వీట్ తినిపించారు.అనంతరం రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు మాట్లాడుతూ వెలకట్టలేని బంధాలు,అనుబంధాలను గుర్తుచేసేది రక్షాబంధన్ అన్నారు. చిన్నప్పటి నుంచే పిల్లలకు దేశభక్తిభావం, బంధాలు,అనుబంధాల విలువలు తెలియజేయాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్. సుజిత రెడ్డి,ఇంచార్జి కే. శశికళ, పాటశాల యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి

కల్వకుర్తి ఆగస్టు 8 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండలం రాంరెడ్డి పల్లి గ్రామానికి చెందిన అల్లం దశరథ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది.ఈ విషయాన్ని స్థానిక బీజేపీ నాయకుల ద్వారా తెలుసుకొని తక్షణ సహాయంగా రూ "5000 రూపాయలు రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ద రెడ్డి అందజేయడం జరిగింది. వారి కుటుంబానికి భవిష్యత్తులో అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమం లో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సంగోజు బ్రహ్మచారి జిల్లా కార్యవర్గ సభ్యులు లిజంబుల శివ శంకర్, బీజేవైఎం మాజీ మండల అధ్యక్షులు జంబుల గణేష్, బీజేవైఎం మాజీ మండల ప్రధాన కార్యదర్శి శివ కుమార్, గ్రామ అధ్యక్షుడు జంబుల జంగయ్య, నాయకులు హరి ప్రసాద్,మెక్కొండ ఆంజనేయులు,దుర్గం కృష్ణయ్య,దయ్యాల శ్రీను,బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వస్త్ర పరిశ్రమ లో ఉప్పొడి మూలాంశాలను ఏకీకృతం చేసే వినూత్న పద్ధతికి ఓయూ కు పేటెంట్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 8... వస్త్ర పరిశ్రమలో పుప్పొడి మూలాంశాలను ఏకీకృతం చేసే వినూత్న పద్ధతికి పేటెంట్ మంజూరైంది.ఈ మేరకు భారత ప్రభుత్వ – పేటెంట్ కార్యాలయం అధికారిక ప్రకటన వెల్లడించింది. శివానీ చిలుకురి, డాక్టర్ ఎ. విజయ భాస్కర్ రెడ్డి సంచలనాత్మక ఆవిష్కరణ కు గాను ఈ గౌరవం దక్కింది. "వస్త్ర పరిశ్రమలో పుప్పొడి మూలాంశాలను ఏకీకృతం చేయడానికి పరాగమంజారి పద్ధతిని ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని బోటనీ విభాగంలో పాలినాలజీ అండ్ ప్లాంట్ సిస్టమాటిక్స్ లాబొరేటరీలో జరిగింది. ఈ నూతన ఆవిష్కరణకు గాను 13 సెప్టెంబర్ 2024 న పేటెంట్ కోసం దరఖాస్తు చేయగా.. 7 ఆగస్టు 2025 న అధికారిక మంజూరును అందుకుంది. కేవలం 11 నెలల్లోనే ప్రక్రియ పూర్తి చేసుకుని పేటెంట్ దక్కించుకోవటం... ఆవిష్కరణ కొత్తదనం, శాస్త్రీయ యోగ్యత, పారిశ్రామిక సంభావ్యతకు నిదర్శనం. పరాగమంజారి పద్ధతి అనేది ఒక వినూత్న విధానం, ఇది పాలినాలజీ–పుప్పొడి ధాన్యాల అధ్యయనం. సంక్లిష్టమైన పుప్పొడి–ఆధారిత మూలాంశాలను వస్త్ర డిజైన్లలో చేర్చడానికి... బొటానికల్ సైన్స్ ను వస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో విలీనం చేయడం ద్వారా ఈ పద్ధతి స్థిరమైన, ప్రకృతి–ప్రేరేపిత ఫ్యాషన్, ఫాబ్రిక్ సౌందర్యం కోసం కొత్త ఆవిష్కరణాలకు మార్గం చూపింది. ఈ సందర్బంగా పేటెంట్ సాధించిన పరిశోధకులు మాట్లాడుతూ... పేటెంట్ గ్రాంట్... ఇంటర్ డిసిప్లినరీ పరిశోధన శక్తిని, పారిశ్రామిక రూపకల్పనను సుసంపన్నం చేయడానికి జీవసంబంధమైన కళారూపాల సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. ఈ పద్ధతి సైన్స్, సృజనాత్మకతను మరింత ఎత్తుకు తీసుకెళ్లటమే గాక, భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేకమైన, బయో–ప్రేరేపిత వస్త్ర ఆవిష్కరణలకు మార్గం సుగమం చేస్తుందని అన్నారు. ఈ మైలురాయి ఉస్మానియా విశ్వవిద్యాలయం యొక్క అత్యాధునిక పరిశోధనలకు నిరంతర సహకారాన్ని, సాంప్రదాయ జ్ఞాన వ్యవస్థలను ఆధునిక పరిశ్రమ అవసరాలతో అనుసంధానించే ఆవిష్కరణలను పెంపొందించడానికి ఉపయోగ పడుతుందని అన్నారు.



## జిల్లెల గ్రామంలో పండుగ సాయన్న జయంతి వేడుకలు

కల్వకుర్తి ఆగస్టు 8 వార్త మిర్రర్ ప్రతినిధి:-నిరుపేదల పై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి,పోరాడిన ధీరశాలి, తెలంగాణ రాబిన్ హుడ్, పండుగ సాయన్న అని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య అన్నారు. శుక్రవారం జిల్లెల గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పండుగ సాయన్న జయంతి కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య మాట్లాడుతూ నిజం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన విప్లవ అగ్ని,పండుగ సాయన్న అన్నారు. తినడానికి తిండి కట్టుకోవడానికిబట్ట లేని సమయంలో నిరుపేదలకు తిండి,బట్టలు అందజేసి ధైర్యాన్ని నింపిన ధీరశీలి సాయన్నను కొనియాడారు. ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలు పండుగసాయన్నను గుండెల్లో పెట్టుకొని చూస్తారని, ఆయన చేసిన మంచి పనులు ఇప్పటికీ పాటల రూపంలో ప్రజలు వింటారని తెలియపరిచారు.ఆయన చేసిన పనులు చూసి పెత్తందారీ వర్గం సాయన్నను అంతమందించడం బాధాకరమన్నారు. ఆయన చనిపోయి 150 సంవత్సరాలు కావస్తున్న పాలమూరు ప్రజల మధ్యలో పదిలంగా ఉండడం ఆయన త్యాగ నిరతికి నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పి.పాండు గౌడ్, ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు జంగయ్య పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిపి మండల్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న వి.జగదీశ్వర్ గౌడ్..

**తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యం లో**

**బీపీ మండల్ (బిందేశ్వర ప్రసాద్ మండల్) జయంతి ఉత్సవాలు**



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :.బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిసి ల ఆరాధ్య దైవం బిందేశ్వర్ ప్రసాద్ మండల్ జయంతిని పురస్కరించుకొని వారోత్సవాలు తేదీ 7 ఆగస్టు నుండి 25 ఆగస్టు వరకు జయంతి వేడుకలు బీసీ ఐక్య వేదిక నిర్వహిస్తుంది. విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో బిసి కమిషన్ బిపి మండల్ చైర్మన్ ఆధ్వర్యంలో భారతదేశ వ్యాప్తంగా తిరిగి బీసీలకున్న సమస్యలు,కష్టాలను పేదరికాన్ని దృష్టిలో ఉంచుకొని 42 సిఫార్సులను ప్రభుత్వానికి అందజేయడం జరిగింది. అందులో కేవలం కొన్ని సిఫార్సులను మాత్రమే అమలు చేయడం జరిగింది. మండల్ జయంతి వారోత్సవాలలో భాగంగా శు క్రవారం రోజు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ బీసీ ప్రముఖ నాయకుడు కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలతో సత్కరించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ముఖ్యంగా ఈ సందర్భంలో బేరీ రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారమే ముఖ్యమని పేదరికం దూరమవ్వటానికి అధికారమే అవసరమని బీపీ మండల్ గారి 42 సిఫార్సులను అమలు పరచాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కోరడం జరిగింది. బిసి కులాలు, కుల సంఘాలు బీసీలందరు ఏకమై మన సమస్యలను తీర్చుకోవడానికి పేదరికాన్ని నిర్మూలించడానికి అదేవిధంగా విద్య వైద్యం ఉపాధి ఉద్యోగం మరెన్నో మరెన్నో ..ప్రజల జీవన విధానంలో పేదరికము, ఆత్మహత్యలు ఆకలి చావులు లేని రాజ్యం తీసుకొని రావటానికి ఎస్సీ ఎస్టీ బీసీలను కలుపుకొని బహుజన రాజ్యమును స్థాపిద్దామని అధికారం గెలుచుకుందామని దానికి అందరూ సహకరించాలని బీసీలు ఏ పార్టీలో ఉన్న బీసీల ఉద్యమాన్ని గుర్తించి సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ముఖ్య నాయకులు కూడా సహాయ సహకారాలు అందించాలని జగదీశ్వర్ గౌడ్ ని కోరడం జరిగింది. అదేవిధంగా ప్రజలందరూ పోరాటం చేసి ఏకమై ఐకమత్యంతో అధికారం సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని ఇందుకు బీసీలందరూ పాల్గొని ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలను కలుపుకొని మన సమస్యలను దూరం చేసుకుందామని తెలియజేయడం జరిగింది. శేరిలింగంపల్లి నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ కు విన్నవిస్తూ బీసీ పోరాటంలో మీరు కాంగ్రెస్ పార్టీలో ఉన్న బి.సి ఉద్యమం కు సహకరించి సహాయ పడాలని కోరడం జరిగింది. బీపీ మండల్ జయంతి వారోత్సవాలు పురస్కరించుకొని శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తన సందేశంలో నిన్ననే ఢిల్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని పేదరిక నిర్మూలనలో భాగంగా బీసీలకు న్యాయం చేద్దామని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయడం జరిగింది అనేకమంది కాంగ్రెస్ ఎంపీలు నాయకులు అందరూ పాల్గొని బీసీలకు మద్దతుగా నిలబడి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి బిసి ధర్నాలో పాల్గొని 42 శాతం రిజర్వేషన్ తప్పకుండా ఇస్తామని పేర్కొనడం జరిగింది. జగదీశ్వర్ గౌడ్ బీసీలు ఎక్కడ ఉద్యమం చేసిన నా సహాయ సహకారాలు ఎప్పటికీ మీ వెంట ఉంటాయని అదేవిధంగా మీరందరూ ఐకమత్యంతో ఏకంగా ఉండి పోరాటం చేయాలని బీసీలు ఎస్సీ ఎస్టీ మైనార్టీ అందరిని కలుపుకొని పోవాలని ఐకమత్యంతో చేసిన ఉద్యమాలు అన్ని సక్సెస్ అవుతాయని తెలియజేసుకుంటూ ప్రజలు కూడా సహకరించాలని ముఖ్యంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ అందరూ బీసీ ఉద్యమానికి సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. మండల్ వారోత్సవాల కార్యక్రమంలో కాంగ్రెస్ ఇంచార్జ్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తో పాటు బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్‌బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ శేరిలింగంపల్లి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్ మియాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బి కృష్ణ సెక్రెటరీ, సీనియర్ పాత్రికేయులు బండి రామకృష్ణ గౌడ్, జర్నలిస్ట్ శ్రీనివాస్ గౌడ్, రామలింగ గౌడ్ గోపి నగర్ సైదులు, ఆర్టీసీ సురేష్ యాదవ్, పద్మశాలి సాగర్, మణికంఠ, ఎం ఐ జి సెక్రెటరీ శ్రీరాములు ప్రధానంగా మహిళా మణులు శేరిలింగంపల్లి నియోజకవర్గ కన్వీనర్ లలితా రాణి ఎంఐజి అధ్యక్షురాలు సంగమ్మ కొండాపూర్ డివిజన్ అధ్యక్షురాలు విజయలక్ష్మి ఆర్గనైజ్ సెక్రెటరీ శ్రీలత సెక్రటరీ వాసుకి, మహిళలు పాల్గొనడం జరిగింది.

# వైభవంగా వరలక్ష్మి వ్రత మహోత్సవం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 8 జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ లలితాంబిక శక్తిపీఠంలో శ్రావణ శు క్రవారం సందర్భంగా శ్రీ వరలక్ష్మి వ్రత మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. వరలక్ష్మి వ్రత శుక్రవారాన్ని పురస్కరించుకుని ఉదయం 11:00 గంటలకు శ్రీవిద్య ఉపాసకులు, శక్తిపీఠ స్థాపకులు సద్గురు శ్రీ రామకృష్ణ గురూజీ మాతాజీ ఆధ్వర్యంలో ఈ మహోత్సవం వైభవంగా జరిగింది.శ్రీ లలితా మాతకు 108 మంత్ర జల కలశాలతో అభిషేకం నిర్వహించబడగా,అనంతరం కుంకుమపూజలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని వరలక్ష్మివ్రతాన్ని ఆచరించారు. కార్యక్రమం అంతా భక్తిశ్రద్ధలతో సాగింది.వ్రతం ఆచరించిన భక్తులు తమతో పసుపు,కుంకుమ, గంధం,అక్షింతలు,పూలు, పండ్లు, తమలపాకులు, కలశపు సామాగ్రి తదితరాలను తెచ్చుకొని పాల్గొన్నారు. పూజ అనంతరం అన్నప్రసాదాన్ని అందరికి అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు గంగాధర్, సురతాని భాగ్యలక్ష్మి, అనిల్, పద్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ తో శేరిలింగంపల్లి ముఖ్య నేతల సమావేశం...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : నంది నగర్ లోని కేటీఆర్ నివాసం యందు గురువారం కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కెటిఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని నిర్వహించిన శేరిలింగంపల్లి ముఖ్యనాయకుల సమీక్షా సమావేశంలో మాధవరం కృష్ణారావు కల్వకుంట్ల తారక రామారావు దిశా నిర్దేశం చేయటం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ నుండి వెళ్లిన ఏ లీడర్ ని కూడా తిరిగి తీసుకోవడం లేదని తేల్చి చెప్పిన కేటీఆర్. ఈ సమావేశంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నాయకులు, మహిళనాయకులు , విద్యార్థి నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేలకోట్ల రూపాయల నిధులతో శేర్లింగంపల్లి నియోజకవర్గం ను అభివృద్ధి చేశామని ఇదే విషయాన్ని నేటికీ ప్రజలు గుర్తుపెట్టుకున్నారని ప్రజల్లో ఉంటూ చేసిన అభివృద్ధిని వివరిస్తూ వారికి ఏదైనా సమస్య ఉన్నా కూడా పరిష్కరించే దిశగా నాయకులు కార్యకర్తలు ముందుకు వెళ్లాలని. తిరిగి మళ్లీ బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మళ్లీ పూర్వ వైభవం తీసుకొద్దామని పిలుపునిచ్చారు. కెసిఆర్ కేటీఆర్ అనే నినాదాలతో దద్దరిల్లిన సమావేశం. ఆగస్టు 24న ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం ను ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించిన ప్రగతి విద్యార్థులు





వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 8 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన ప్రగతి ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు రక్షాబంధన్ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థినిలు రాయికల్‌లోని రక్షకబట నిలయం, ఎమ్మార్వో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాలను సందర్శించి అక్కడ విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైనికుల పట్ల, ప్రభుత్వ ఉద్యోగుల పట్ల తమ గౌరవాన్ని వ్యక్తపరిచారు. రాఖీలు కడుతూ అందరికీ రక్షణ మరియు స్నేహ బంధం అనే సందేశాన్ని చేరవేశారు. నేను నీకు రక్ష... నువ్వు నాకు రక్ష... మనిద్దరం కలిసి దేశానికి, ధర్మానికి రక్ష అని అంటూ అధికారులకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా అధికారులు విద్యార్థుల పట్ల సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఉత్సాహాన్ని అభినందిస్తూ, దేశభక్తి, నైతిక విలువల పట్ల అంకితభావంతో ఎదగాలని ఆశించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల అధ్యాపకులు, నిర్వాహకులు సమర్ధవంతంగా ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఈ తరహా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి ప్రిన్సిపాల్ బాలె శేఖర్, డైరెక్టర్ నిఖిల్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రప్రధమంగా లక్ష్మీసాయి కంటి ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ కింద కంటి పరీక్షలు ఆపరేషన్

## డాక్టర్ రవికుమార్.



మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 8:- జిల్లాలోనే ప్రప్రధమంగా కంటి వైద్య విభాగానికి ఆరోగ్యశ్రీ ఈహెచ్ఎస్ సేవలు తమ వైద్యశాలలో అందుబాటులోకి వచ్చాయని స్థానిక లక్ష్మీ సాయి మోడ్రన్ కంటి ఆసుపత్రి డాక్టర్ డి.రవికుమార్ తెలిపారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్య రంగంలో ఇప్పటివరకు పలు విభాగాలకు సంబంధించి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పలు విధాలుగా రాయితీలు అందించినప్పటికీ జిల్లాల్లో ప్రధానంగా కళ్లకు అవసరమయ్యే శస్త్ర చికిత్సలు, వైద్య పరీక్షలకు గాను ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, జిహెచ్ఎస్ కార్డులకు ఉచిత వైద్య సేవలను అందజేస్తున్నామని తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా కంటి వైద్య విభాగంలో అత్యాధునిక పరికరాలతో శస్త్ర చికిత్సలు చేస్తూ అపార అనుభవం గడించిన తమ ఆసుపత్రి సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేటాయించిన అనుమతులను అర్హత గల వారందరూ తమ కార్డుల ద్వారా ఉచిత వైద్య శస్త్ర చికిత్సలు చేయించుకోవచ్చని, ఈ అవకాశాన్ని పట్టణ పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని డాక్టర్ కోరారు.

# పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న ముఠా అరెస్టు

## లారీ బియ్యం స్వాధీనం



మిర్యాలగూడ, ఆగస్టు 8:-( వార్త మిర్రర్) : పిడిఎస్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్న ఐదుగురు నిందితుల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఒక లారీ, రూ.10.50 లక్షల విలువచేసే బియ్యమును స్వాధీన పరుచుకున్నట్లు డీఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపారు. శు క్రవారం స్థానిక టూ టౌన్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీలోని గుంటూరు జిల్లాకు చెందిన కొమ్మలపాటి శ్రీనివాస్ గుంటూరు జిల్లాలోని పత్తిపాడు ఏరియాలో వట్టి చెరుకూరు మండలంలో చామలమూడి గ్రామంలో వెంకట సుబ్బారావు పద్మజా రైస్ ట్రేడర్స్ లో గుమస్తాగా పనిచేస్తూ అప్పి ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రైస్ మిల్లు పరిసరాలలో ఉన్న వట్టి చెరుకూరు, నల్లపాడు, లాలాపేట, కాకాని, పత్తిపాడు లోని అనేక గ్రామాలతోపాటు రాష్ట్ర సరిహద్దు గ్రామాల నుండి తెల్ల రేషన్ కార్డు కలిగిన వారి నుండి పిడిఎస్ బియ్యం సేకరించి పాలిష్ చేసి అధిక ధరలకు ఆర్మూరు, ఒరిస్సా, గుజరాత్, తమిళనాడు, పుదుచ్చేరి, కాకినాడ ప్రాంతాలకు విక్రయించేవారని తెలిపారు. గుజరాత్ కు చెందిన మనసుక్ భాయ్ చేసిన ఆర్డర్ కు గాను ఈనెల 5న 600 తెల్లని ప్లాస్టిక్ సంచిలలో 300 గంటల పిడిఎఫ్ బియ్యం లోడ్ చేసి పద్మజా రైస్ ట్రేడర్స్ మిల్లు రసీదులు రాసి దానిని గుజరాత్ కాకినాడకు సంబంధించిన బ్రోకర్ రమేష్ కు సంబంధించిన శ్రీ వెంకటేశ్వర రైస్ ట్రేడర్స్ రసీదు పై నమోదు చేసి తరలిస్తుండగా వాడపల్లి చెక్ పోస్ట్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా దందాలో ప్రమేయం ఉన్న గుంటూరుకు చెందిన కొమ్మలపాటి శ్రీనివాస్ వెంకట సుబ్బారావు, పల్నాడు జిల్లా పిడుగురాళ్లకు చెందిన మహేష్ రెడ్డి, నరసరావుపేటకు చెందిన షకీలా, శ్రీనివాస్, గుజరాత్ కు చెందిన డ్రైవర్ మనుబాయి మక్వేన అరెస్టు చేశామని తెలిపారు. పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన బ్రోకర్ రమేష్, సాయి కొనుగోలు దారుడు మన్సుక్ బాయ్ పరారీలో ఉన్నట్లు చెప్పారు. వీరి నుండి ఒక లారీ, రూ.10.50లక్షల విలువ చేసే బియ్యం స్వాధీనపరచుకున్నట్లు చెప్పారు. నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు పిడిఎస్ బియ్యం రవాణా చేసిన అమ్మిన, కొనుగోలు చేసిన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తరచూ పిడిఎస్ బియ్యం రవాణా చేసినట్లయితే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని పేర్కొన్నారు. కేసును చేదించిన వాడపల్లి శ్రీకాంత్ రెడ్డి త్రిపురారం ఎస్ఐ కే.నరేష్ లను అభినందించారు.



# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 8జగిత్యాల పట్టణ%శీ% చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం తేదీ: 08.08.2025, శ్రావణ మాసం, శుక్ల పక్షం, మూడవ శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం పర్వ దినం పురస్కరించుకొని, 60 మంది మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, మరొక్క మాతను ఎంపిక చేసిన వారి కి చీరను ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. ఈ శ్రావణ మాసంలో వచ్చె ఐదు శుక్రవారంలు, ప్రతి శుక్రవారం ఒక చీర బహుకరించడం జరుగుతుంది. ఇట్టి చీరలను బహుకరించిన వారు వడ్లగట్ట గోపి - స్వాతి దంపతులు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస్, భారతల రాజసాగర్, అర్చకుల, చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు లత, స్వాతి, గీత, సంధ్య, సుజాత, రాణి, పుష్ప లత, లక్ష్మి, కృష్ణ వేణి, వసంత తదితరులు పాల్గొన్నారు.



# జిహెచ్ఎంసి సిబ్బంది బాగుంటేనే కాలనీలన్నీ శుభ్రంగా ఉంటాయి : బానోత్ సుజాత నాయక్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 8 ... జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది సేవలు అభినందనీయమని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని అనుపమ నగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో శుక్రవారం జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బందికి జిహెచ్ఎంసి నుండి పంపిణీ చేస్తున్న రక్షణ పరికరాలను కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం కాలనీలో పరిశుభ్రత పాటిస్తూ కాలనీవాసులకు ఎంతో మేలు చేస్తున్నారని తెలిపారు. వారు బాగుంటేనే కాలనీలన్నీ శుభ్రంగా ఉంటాయని సుజాత నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ఆర్ఎస్ఎస్ రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో రక్షాబంధన్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 8 : ఆర్ఎస్ఎస్ రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో రక్షాబంధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వక్త అశోక్ రావు మాట్లాడుతూ భారతీయులందరూ కూడా దేశానికి రక్షణ లాగా నిలవాలని, రాఖీ పండగ అనేది సోదర సోదరీమణుల బంధుత్వాన్ని దృడంగా నిలుపుతుందని అన్నారు. అనంతరం స్వయం సేవకులందరు ఒకరికొకరు రాఖీ కడుతూ నీకు నేను రక్ష నీవు నాకు రక్ష మనిద్దరం దేశానికి ధర్మానికి రక్ష అంటూ రాఖీలు కట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యులు తోపారపు రవీందర్, కుర్మ మల్లారెడ్డి, కుర్ర శ్రీనివాస్, మామిడాల లక్ష్మి నారాయణ, గంగాధర్, చెంగలి మహేష్, బస్వారాజ్, శివ తదితరులు పాల్గొన్నారు..

# పేద ప్రజల పెన్నిధి పండుగ సాయన్న యువత సాయన్నను ఆదర్శంగా తీసుకోవాలి

**వెంకటేశ్వర్లు ముదిరాజ్**

మిర్యాలగూడ ఆగస్టు 8:-( వార్త మిర్రర్) పండుగ సాయన్న ముదిరాజ్ ఆనాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ఒక సరికొత్త బహుజన రాజ్యం స్థాపించడానికి తీవ్ర ప్రయత్నం చేశాడని బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ అన్నారు. పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహంలో ఆయన జయంతినీ పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ సాయన్న సామాన్య ముదిరాజ్ కుటుంబంలో జన్మించాడని అతను మంచి పరాక్రమవంతుడు, బలశాలని అన్నారు.అతను ప్రజల పక్షాన నిలబడి ఆధిపత్య వర్గాలపై యుద్ధం చేశాడు. ఆ రోజుల్లో పెత్తందారులు, దేశ్ ముఖ్ ల, కరణం పటేల్, భూస్వాములు స్వైర విహారం చేస్తూ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తూ ఆధిపత్యానికి అడ్డు అదుపు లేకుండా పోతున్న తరుణంలో ఇవన్నీ చూసి సాయన్న దళాన్ని ఏర్పాటు చేసుకొని సొంతంగా ఆయుధాలు తయారు చేయడం నేర్చుకున్నాడని అటు పిమ్మట ధనవంతులను, భూస్వాములను,సంపన్నుల ఇళ్ల పైన దాడి చేసి గోదాములు పగలగొట్టి ధాన్యం బస్తాలు బయటకు తెచ్చి పేదలకు పంచేవాడని ఆ క్రమంలో పేద ప్రజలకు దేవుడయ్యారని అన్నారు.బడుగు బలహీన వర్గాలు అందరినీ ఏకం చేసి వారిని



చైతన్యపరచుటలో విజయం సాధించాడన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ బాలుర వసతి గృహ వార్డెన్ తరుణ్ కుమార్ సార్, చంటి, గోపీచంద్, సాయి కిరణ్, జానకిరాముడు, కార్తీక్, గణేష్, జీవన్, వాసు, సాయి, అజయ్ పాల్గొన్నారు

# రైతుల పరిస్థితి ధాన్యం అమ్మబోతే అడవి...

**ఎరువులు కొనబోతే కొరివి**

**రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు.**

మిర్యాలగూడ , ఆగస్టు 8:-( వార్త మిర్రర్) రైతులు తమ ఉత్పత్తులు అమ్మబోతే అడవి ఎరువులు కొనబోతే కొరివిలా ఉందని రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య అన్నారు. దామరాచర్ల మండలం బొత్తలపాలెం గ్రామంలో తెలంగాణ రైతు సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ ఆగస్టు 13న నల్లగొండలో క్విట్ ఇండియా దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర రైతు సంఘం నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో నిరసనలు ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొని వచ్చి వాటిని పూర్తిస్థాయిలో రద్దు చేయకుండా తాత్కాలిక ఉపసహరించుకోవటం సరికాదన్నారు. రైతులకు భవిష్యత్తులో నష్టం జరిగే పరిస్థితి ఉందని నల్ల చట్టాలను పూర్తిస్థాయిలో రద్దు చేయాలని లేని పక్షంలో రైతుల్ని కలుపుకొని కేంద్ర ప్రభుత్వం మీద పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం పునరా ఆలోచన చేసి స్వామినాథన్ కమిషన్ సిఫారసును అమలు చేయాలని అప్పుడే రైతులకు న్యాయం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం ఎన్ని మాయ మాటలు చెప్పినా కూడా రైతులకు ప్రయోజనం ఉండదని వారన్నారు. రైతుల పరిస్థితి కొనబోతే కొరివి అమ్మపోతే అడవి అన్న చందంగా ఉన్నది తప్ప నేడు ఎరువుల కోసం పడిగాపులు కాసి కొందామని చూసినా కూడా ఎరువులు అందుబాటులో లేకపోవడం విచారకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు ప్రయోజనాలు కోరినట్లయితే ఎరువులు, విత్తనాలు రైతులకు సబ్సిడీ మీద అందించాలన్నారు. రైతుల దగ్గర ఉన్న వరి ధాన్యాన్ని రూ.2200 నుండి 2300 కు కొనుగోలు చేసి ఇవ్వాలా రైతుల దగ్గర నుండి ధాన్యం వెళ్ళిపోగానే రూ.3000 నుండి 3500 వరకు ధాన్యాన్ని



అమ్ముతున్నారన్నారు. పత్తి, మిర్చి, అపరాలు అన్నిటిని రైతులు నిలవంచుకునేందుకు ఒక మండల కేంద్రంలో గిడ్డంగులు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. సమస్యల మీద రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో దామరచర్ల సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ కుమార్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు ధానావత్ శాంత, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ధీరావత లింగనాయక్, మండల సమితి సభ్యులు జమ్మల కోటయ్య పేరుపొంగు లక్ష్మయ్య పేరుపొంగు సైదులు పోలేపల్లి లక్ష్మయ్య పున్నయ్య ఈ ఇరిమియా దావీదు సైదమ్మ పాల్గొన్నారు.

# 65 వేల దిగువకు సెన్సెక్స్




ముంబై: ఐటీ, టెక్, మెటల్ షేర్లలో అమ్మకాలు తలెత్తడంతో స్టాక్ సూచీలు రెండోరోజూ నష్టాలు చవిచూశాయి. విదేశీ ఇన్వెస్టర్ల వరుస విక్రయాలు, ప్రపంచ ఈక్విటీ మార్కెట్లలోని ప్రతికూలతలూ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. సెన్సెక్స్ ఉదయం 125 పాయింట్ల నష్టంతో 65,026 వద్ద మొదలైంది. ట్రేడింగ్‌లో 396 పాయింట్లు పతనమై 64,755 వద్ద ఇంట్రాడే కనిష్టాన్ని తాకింది. ఆఖర్లో కొనుగోళ్ల మద్దతు లభించడంతో కొంతమేర నష్టాలు భర్తీ చేసుకుంది. చివరికి 202 పాయింట్లు క్షీణించి 64,948 వద్ద స్థిరపడింది. నిఫ్టీ రోజంతా 19,254 - 19,365 శ్రేణిలో కదలాడింది. ఆఖరికి 55 పాయింట్ల నష్టపోయి 19,310 వద్ద నిలిచింది. ఎఫ్ఎంసీజీ, మెటల్, ప్రభుత్వరంగ రంగ బ్యాంకులు షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది. విదేశీ ఇన్వెస్టర్లు రూ.267 ఈక్విటీ షేర్లను విక్రయించగా, సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.339 కోట్ల షేర్లను కొన్నారు. ఈ వారం మొత్తంగా సెన్సెక్స్ 374 పాయింట్లు, నిఫ్టీ 118 పాయింట్లు చొప్పున నష్టపోయాయి.

**మార్కెట్లో మరిన్ని సంగతులు**

అమెరికాలో టెక్నాలజీ షేర్లకు ప్రాతినిధ్యం వహించే నాస్‌డాక్ సూచీ పతన ప్రభావం దేశీయ ఐటీ షేర్లపై పడింది. టీసీఎస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, విప్రో షేర్లు 2 నుంచి 1.50% పతనమయ్యాయి. ఆరంభ నష్టాలను భర్తీ చేసుకున్న అధిక వెయిటేజీ రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు ఒకశాతం లాభపడి రూ. 2,557 వద్ద స్థిరపడింది. జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లు సోమవారం లిస్టింగ్ అవుతున్నట్లు కంపెనీ చేసిన ప్రకటనతో ఈ షేరుకు డిమాండ్ లభించింది. నష్టాల మార్కెట్లోనూ కాంకర్డ్ బయోటెక్ లిస్టింగ్ మెప్పించింది. ఇష్యూ ధర (రూ. 741) తో పోలిస్తే బీఎస్ఈలో 21% ప్రీమియంతో రూ.900 వద్ద లిస్టయ్యింది. ట్రేడింగ్‌లో 33% దూసుకెళ్లి రూ.987 వద్ద ఇంట్రాడే గరిష్టాన్ని తాకింది. చివరికి 27% లాభంతో రూ.942 వద్ద స్థిరపడింది. కంపెనీ విలువ రూ.9,853 కోట్లుగా నమోదైంది. 4 ప్రాంతీయ చానెల్స్ లాంచ్‌కు సమాచార, ప్రసార శాఖ ఆమోదం తెలపడంతో ఎన్‌డీటీవీ షేరు 2% లాభపడి రూ.225 వద్ద నిలిచింది. ట్రేడింగ్‌లో 5% బలపడి రూ.232 వద్ద ఇంట్రాడే గరిష్టాన్ని తాకింది.

# ట్రంప్ ఒత్తిడికి తలొగ్గి రష్యా నుంచి చమురు కొనుగోళ్లు ఆపేస్తే.. గ్లోబల్ మార్కెట్‌లో 10శాతం పెరగనున్న ధర!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాలతో విరుచుకుపడుతున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు ఆపేయాలంటూ ట్రంప్ భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే, ట్రంప్ ఒత్తిడికి తలొగ్గి చమురు కొనుగోళ్లు ఆపేస్తే.. ప్రపంచ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు 10శాతం పెరిగే అవకాశం ఉందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ప్రపంచ ముడి చమురు సరఫరాలో రష్యా వాటా పది శాతం ఉంది. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిచిపోతే.. ఈ లోటును భర్తీ చేసేందుకు ఇతర దేశాలు ముందుకు వచ్చే వరకు అంతర్జాతీయంగా చమురు ధరలు వేగంగా పెరిగే అవకాశాలున్నాయి. ముడి చమురు ధరలు పెరగడం వల్ల ఆయా దేశాల దిగుమతి ఖర్చులు పెరుగడంతో పాటు ఉత్పత్తి ఖర్చులు, ద్రవ్యోల్బణంపై తీవ్రమైన ప్రభావం పడే అవకాశాలున్నాయి. దాంతో గ్లోబల్ జీడీపీ వృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అస్థిరత, అనిశ్చితి సమయంలో జరుగుతుండడం వల్ల ఆర్థిక వ్యవస్థపై తీవ్రమైన ప్రభావం పడే అవకాశం ఉంది. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు నిలిపివేస్తే.. దేశానికి ముడి చమురు దిగుమతి బిల్లుపై అదనంగా సుమారు 12 బిలియన్ డాలర్లు భారం పడే అవకాశం ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరమైన 2025-26లో మిగిలిన కాలానికి రష్యా చమురు కొనుగోలు ఆపితే.. అదనపు ఖర్చు 9 బిలియన్ డాలర్లు కాగా.. 2026-27లో ఇది 11.7 బిలియన్ల డాలర్లకు చేరుకునే అవకాశాలున్నాయి. 2024-25లో భారతదేశం మొత్తం 24.5 కోట్ల మెట్రిక్ టన్నుల ముడి చమురు దిగుమతి చేసుకుంది. ఇందులో 8.8 కోట్ల మెట్రిక్ టన్నులు రష్యా నుంచి తీసుకున్నదే. 2019-20లో రష్యా వాటా 1.7 శాతం మాత్రమే ఉండగా.. 2024-25 నాటికి ఇది 35.1 శాతానికి పెరిగింది. 2022లో ఉక్రెయిన్ యుద్ధంపై పడిన పశ్చిమ దేశాల ఆంక్షల తర్వాత, రష్యా నుంచి భారత్ భారీ డిస్కౌంట్ ధరలకు చమురు కొనుగోలు చేయడం మొదలుపెట్టింది. దాంతో భారతదేశానికి రష్యా అతిపెద్ద ముడి చమురును సరఫరా చేసే దేశంగా మారింది. 2030 నాటికి దేశీయ చమురు అవసరం రోజుకు 10 లక్షల బారెళ్ల వరకు




పెరిగే అవకాశం ఉంది. రష్యా చమురు సరఫరా ఆటంకం ఏర్పడితే.. మధ్యప్రాచ్య దేశాల నుంచి ఉన్న ఒప్పందాల ఆధారంగా భారత్ మళ్లీ అక్కడి నుంచే కొనుగోలు చేసే అవకాశం ఉంది. ఈ ఒప్పందాల్లో ఉన్న సౌలభ్యాలను ఉపయోగించుకుని సరఫరా లోటును పూడ్చుకునేందుకు అవకాశం ఉంటుంది. అయితే, భారత చమురు సరఫరా వ్యవస్థ అనుకూలంగా ఉన్నా కూడా.. రష్యా నుంచి తక్కువ ధరకే దొరికే చమురును వదులుకోవడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై ధరల పెరుగుదల రూపంలో ప్రభావం పడే అవకాశం ఉంది.




# ఆఫర్స్.. ఇంకా చాలా సర్‌ప్రైజెస్ ఉన్నాయ్!

బెంగళూరు: ఆన్‌లైన్ ఈ-ఫ్యాషన్ రీటైలర్ ఆజియో ఫెస్టివ్ సీజన్లో 'ఆల్‌స్టార్స్ సేల్' పేరుతో సరికొత్త ఆఫర్‌ను ప్రకటించింది. జాతీయ, అంతర్జాతీయ ఫ్యాషన్ బ్రాండ్స్‌కు చెందిన 10 లక్షలకు పైగా భిన్న వస్త్రాలపై 50శాతం నుంచి 90 శాతం వరకు డిస్కౌంట్లను అందిస్తోంది. అంతేకాదు తొలిసారి యాప్ సైన్ అప్ ద్వారా రూ.500 తక్షణ క్యాష్‌బ్యాక్‌ను పొందవచ్చు. ఇప్పటికే ప్రారంభమైన ఈ ఆఫర్ సెప్టెంబర్ 25 వరకు అందుబాటులో ఉంటుంది.

# ఏం జరిగింది?..విదేశాల్లో భారత కంపెనీల పెట్టుబడులు డౌన్

ముంబై: భారత కంపెనీలు విదేశాల్లోని తమ వెంచర్లలో చేసే పెట్టుబడులు ఆగస్ట్ నెలలో 59 శాతం తగ్గి 1.03 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అంతక్రితం ఏడాది ఇదే నెలలో భారత కంపెనీలు విదేశాల్లో చేసిన పెట్టుబడులు 2.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఈ ఏడాది జూలై నెలకు సంబంధించి పెట్టుబడులు చూసినా, 1.12 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. లెన్స్‌కార్ట్ సొల్యూషన్స్.. సింగపూర్‌లోని తన సబ్సిడరీలో 319 మిలియన్ డాలర్లను ఇన్వెస్ట్ చేసింది. గ్లెన్‌మార్క్ ఫార్మాస్యూటికల్స్ స్విట్జర్లాండ్‌లోని సబ్సిడరీలో 100 మిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టింది.

## కొత్త టూల్ వచ్చేసింది..చూశారా మీరు?

**ఇన్‌స్టాగామ్‌లో పేరెంటల్ పర్యవేక్షణ సాధనాలు**

న్యూఢిల్లీ: ఫొటో షేరింగ్ ప్లాట్‌ఫాం ఇన్‌స్ట్రాగామ్ తాజాగా భారత్‌లో పేరెంటల్ పర్యవేక్షణ సాధనాలను ప్రవేశపెట్టింది. తమ టీనేజీ పిల్లల ఇన్‌స్ట్రా ఖాతాలను తల్లిదండ్రులు పర్య వేక్షించేందుకు ఇవి సహాయపడగలవని సంస్థ తెలిపింది. అలాగే ఈ విషయంలో సహాయం కోసం నిపుణులు అందించే వనరులతో ఫ్యామిలీ సెంటర్ ఫీచర్‌ను కూడా ప్రవేశపెడుతున్నట్లు ఇన్‌స్ట్రాగామ్ పేర్కొంది. టీనేజీ పిల్లలను ఆన్‌లైన్‌లో సురక్షితంగా ఉంచేందుకు, తల్లిదండ్రులకు మరింతగా పర్యవేక్షణా అధికారాలను ఇచ్చేందుకు ఈ సాధనాలు, వనరులు ఉపయోగపడగలవని వివరించింది.

# హౌసింగ్ ప్రాజెక్టులకు రూ. 350కోట్లు ఎల్డెకో, హెచ్‌డీఎఫ్‌సీ క్యాపిటల్

న్యూఢిల్లీ: ప్రయివేటు రంగ కంపెనీ హెచ్‌డీఎఫ్‌సీ క్యాపిటల్‌తో చేతులు కలిపినట్లు రియల్టీ సంస్థ ఎల్డెకో గ్రూప్ తాజాగా పేర్కొంది. తద్వారా దేశవ్యాప్తంగా పలు పట్టణాలలో హౌసింగ్ ప్రాజెక్టుల అభివృద్ధిని చేపట్టనున్నట్లు తెలియజేసింది. ఇందుకు రూ. 350 కోట్లతో నిధి(ఫండ్) ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. వెరసి అందుబాటు ధరల రెసిడెన్షియల్ ప్రాజెక్టుల అభివృద్ధికి వీలుగా హెచ్-కేర్3 పేరుతో రియల్టీ ఫండ్‌కు తెరతీసినట్లు ఎల్డెకో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ప్రాపర్టీస్ తెలియజేసింది. ప్రస్తుతం ఎల్డెకో గ్రూప్ ఢిల్లీ-ఎన్‌సీఆర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో నాలుగు హౌసింగ్ ప్రాజెక్టులను గుర్తించింది. వీటిపై రూ. 175 కోట్లను ఇన్వెస్ట్ చేయనుంది. కాగా.. ఇంతక్రితం కూడా హెచ్‌డీఎఫ్‌సీ క్యాపిటల్‌తో భాగస్వామ్యంలో ఎల్డెకో గ్రూప్ హెచ్-కేర్1 పేరుతో రూ. 150 కోట్ల రియల్టీ ఫండ్‌ను ఏర్పాటు చేసింది. తద్వారా తక్కువ ఎత్తులో, ప్లాటెడ్ అభివృద్ధి ప్రాజెక్టులను చేపడుతోంది. తొలిగా ఈ ఏడాది మార్చిలో ఎల్డెకో ప్యారడైజో పేరుతో పానిపట్‌లో 35 ఎకరాల ప్లాటెడ్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది.

# బీ న్యూ మొబైల్స్ స్టోర్లలో భారీ ఆఫర్

హైదరాబాద్: ప్రముఖ మొబైల్స్ విక్రయ సంస్థ బీ న్యూ మొబైల్స్ కస్టమర్ల కోసం ఐఫోన్ 14 సిరీస్‌ను అందుబాటులోకి తెచ్చింది. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కంపెనీ సీఎండీ వై బాలాజీ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయి నితేష్, యాపిల్ సంస్థ ప్రతినిధులు మార్కెట్లోకి లాంఛనంగా విడుదల చేశారు. ఐసీఐసీఐ బ్యాంకు ద్వారా కొనుగోలుపై 25శాతం కచ్చితమైన బైబ్యాక్ ఆఫర్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ద్వారా కొనుగోలుపై రూ.5 వేల వరకు క్యాష్‌బ్యాక్ ఆఫర్‌ను పొందవచ్చు."తెలుగు రాష్ట్రాల్లోని 150 అవుట్‌లెట్లలో ఈ మోడళ్లు లభ్యమవుతాయి. కస్టమర్లంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి" అని సంస్థ సీఎండీ వై.బాలాజీ తెలిపారు.

# పేరు మార్చుకున్న బడా కంపెనీ.. కారణం ఇదే

హైదరాబాద్: విమానాశ్రయాల అభివృద్ధి, నిర్వహణలో ఉన్న జీఎంఆర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పేరు మారింది. ఇక నుంచి జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌గా వ్యవహరిస్తారు. విమా నాశ్రయేతర వ్యాపారాలను విడదీసిన తర్వాత కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 15 నుంచి కొత్త పేరు కార్యరూపంలోకి వచ్చిందని కంపెనీ ప్రకటించింది. ప్రస్తుతం హైదరాబాద్, ఢిల్లీతోపాటు ఫిలిప్పైన్స్‌లోని సెబు విమానాశ్రయాలు జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ నిర్వహణలో ఉన్నాయి. ఇండోనేషియాలోని కౌలనాము ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి, నిర్వహణ హక్కులను సంస్థ చేజిక్కించుకుంది. గోవా, ఆంధ్రప్రదేశ్‌లోని భోగాపురం, గ్రీస్‌లోని క్రీతి విమానాశ్రయాలను అభివృద్ధి చేస్తోంది.

# చిన్న కంపెనీల నిర్వచనం సవరణ

న్యూఢిల్లీ: చిన్న కంపెనీలకు నిబంధనల అమలు భారం తగ్గించడం కోసం కార్పొరేట్ మంత్రిత్వ శాఖ.. పెయిడప్ మూలధనం, టర్నోవర్ పరిమితులు సవరించింది. అంతేకాదు, చిన్న కంపెనీల నిర్వచనాన్ని కూడా సవరించింది. చిన్న కంపెనీల పెయిడప్ క్యాపిటల్ గరిష్ఠ పరిమితిని "రూ.2 కోట్లు మించకుండా" అన్న దాన్ని "రూ.4 కోట్లు మించకుండా" అని, టర్నోవర్ పరిమితిని "రూ.20 కోట్లు మించకుండా" అన్నదాన్ని "రూ.40 కోట్లు మించకుండా" అని సవరించింది.